


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శనివారం** మార్చి 02,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - బహళ పక్షంతిథి:సప్తమి తె3.34 వరకువారం:శనివారం (స్థిరవాసరే) నక్షత్రం:విశాఖ ఉ10.32వరకుయోగం:వ్యాఘాతం మ2.19 వరకు కరణం:విష్టి మ3.24 వరకు తదుపరి బవ తె3.34 వరకు వర్జ్యం:మ2.39 - 4.19దుర్ముహూర్తము:ఉ6.21 - 7.55అమృతకాలం:రా12.34 - 2.12 రాహుకాలం:ఉ9.00 - 10.30 యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 156 వైఎస్ఆర్/కడప శనివారం 02 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 156 YSR/KADAPA Saturday, 02 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా రెడీ

ఢిల్లీ: మార్చి 01 (తరణం బ్యూరో)ఎన్నికల షెడ్యూల్ రాకముందే బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించనుంది. ఇందుకుగాను ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది.తొలిజాబితాలో అభ్యర్థుల పేర్ల ఖరారు కోసం గురువారం సాయంత్రం సమావేశమైన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) భేటీ శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల వరకు సాగింది.ప్రధాని నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, పలువురు ఇతర కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, తెలంగాణ,

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఉత్తరాఖండ్ , గుజరాత్, గోవా, చత్తీస్గఢ్ రాష్ట్రాల నేతలతో బీజేపీ సీఈసీ భేటీ అయింది.ప్రకటించనున్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో ఈ జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో గెలిచిన సీట్లు, పార్టీ బలహీనంగా ఉన్న సీట్లలో అభ్యర్థులను తొలుత ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.దీని ద్వారా ఆయా అభ్యర్థులకు ఎన్నికల ప్రచారానికి కనీసం 50 రోజుల సమయం దొరుకుతుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. కాగా, తొలి జాబితాలో తెలంగాణ నుంచి సుమారు 8 మంది అభ్యర్థులు ఖరారైనట్లు సమాచారం. ఖరారైన వారిలో సికింద్రాబాద్-కిషన్‌రెడ్డి, నిజామాబాద్-ధర్మపురి అరవింద్,




కరీంనగర్- బండి సంజయ్, చేవెళ్ల- కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భువనగిరి- బూర నర్సయ్యగౌడ్, హైదరాబాద్- మాధవిలత, మహబూబ్‌నగర్- డీకే అరుణ, నాగర్‌కర్నూల్- భరత్ ప్రసాద్ ఉన్నట్లు తెలుస్తోంది.

# టెక్సాస్ పాన్‌హ్యాండిల్ కార్చిచ్చుకు 10 లక్షల ఎకరాలు భస్మం



ఇంటర్నెట్‌డెస్క్ మార్చి 01 (తరణం బ్యూరో): అమెరికా లోని టెక్సాస్ పాన్‌హ్యాండిల్ వద్ద కార్చిచ్చులు అత్యంత తీవ్ర రూపం దాల్చాయి. వీటిల్లో అతి పెద్దదైన ది స్మోక్ హౌస్ క్రీక్ కారణంగా ఇప్పటి వరకు దాదాపు 10 లక్షల ఎకరాల్లో ఉన్న చెట్లు, పొలాలు, గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి.వీటి తీవ్రతను నమోదు చేయడం మొదలుపెట్టిన 1980 నుంచి ఆ రాష్ట్ర చరిత్రలో ఇదే అతిపెద్ద కార్చిచ్చు. శుక్రవారం కూడా పొడి వాతావరణం కొనసాగనుండటంతో ఇది ఆగే పరిస్థితి లేదు. ఈ అగ్ని కీలలు ఉపగ్రహ చిత్రాల్లో స్పష్టంగా కనిపించడం గమనార్హం. గురువారం సాయంత్రం నాటికి పొరుగు రాష్ట్రమైన ఓక్లహామాలో కూడా మరో 31,500 ఎకరాలను ఇది కాల్చేసింది. అక్కడ కూడా అత్యవసర పరిస్థితి విధించారు.గాజాలో ఘోరంటెక్సాస్ చుట్టుపక్కల వ్యాపించిన మొత్తం కార్చిచ్చులు కలిపి 2,000 చదరపు కిలోమీటర్ల మేర భస్మం చేశాయి. అమెరికాలోని డెలావేర్ రాష్ట్రం విస్తీర్ణానికి ఇది సమానం. ఇప్పటి వరకు స్మోక్ హౌస్ క్రీక్ కార్చిచ్చుకు ఇద్దరు వ్యక్తులు చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు.మంటలు వ్యాపించిన ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయినట్లు నార్త్ పవర్ ఎలక్ట్రిక్ కో-ఆపరేటివ్ సంస్థ ప్రకటించింది. దాదాపు 115 మైళ్లలో ఉన్న విద్యుత్తు తీగలను పునరుద్ధరించాలని తెలిపింది.హెంప్‌హిల్ ప్రాంతంలో భారీగా గృహాలు దహనమయ్యాయి. దాదాపు 4,00,000 ఎకరాల్లో మంటలు వ్యాపించాయి. వేల సంఖ్యలో పశువులు చనిపోయాయి. టెక్సాస్ రాష్ట్రంలో 85 శాతం పశు సంపద పాన్‌హ్యాండిల్ ప్రాంతంలోనే ఉంది.మరోవైపు విండీడ్యూసీ ఫైర్, గ్రేప్‌వైన్ ఫైర్, మెజెంటా ఫైర్ వంటివి భారీ స్థాయిలోనే నష్టం చేకూర్చాయి. టర్కీ ట్రాక్ రెంచ్ ప్రదేశంలోని చారిత్రక ప్రదేశాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# పేద పిల్లల కోసమే 'జగన్నాథ' రథం కదులుతోంది:

## పామర్రులో సీఎం జగన్

కృష్ణాజిల్లా: మార్చి 01 (తరణం బ్యూరో)చదువు అనే సంపదతో ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదగాలని, ఇందుకోసమే జగన్నాథ రథం కదులుతోందని ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో రూ.708.68 కోట్ల 'జగనన్న విద్యా దీవెన' నిధులను బటన్ నొక్కి పిల్లలు, తల్లుల జాయింట్ ఖాతాల్లోకి సీఎం జగన్ విడుదల చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ పెద్ద చదువులు చదువుకునేందుకు అవసరమైన పూర్తి డబ్బును పిల్లల తల్లులకు ఇచ్చి తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే కార్యక్రమమే విద్యాదీవెన అని తెలిపారు.'రాష్ట్రంలో పెద్ద చదువులు చదువుతున్న 93 శాతం మంది పిల్లలు 9 లక్షల 44వేల 666 మందికి జగనన్న ప్రభుత్వమే ఫీజులు కడుతోంది. ఏ పేదవాడు కూడా చదువుల కోసం అప్పులపాలు కాకూడదని మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీలతో పాటు మిగిలిన కులాల వారిని స్కీమ్‌కు అర్హులుగా చేసేందుకు ఆదాయపరిమితిని 2 లక్షల దాకా పెంచాం. దీంతో లబ్ధిదారుల సంఖ్య పెరిగి 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలుగుతున్నాం.గతంలో ఇంతే ఫీజులు కడుతాం.. ఇంత కంటే ఎక్కువ కట్టం.. మీ చావులు మీరు చావండి అన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ ప్రస్తుతం త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ మూడు నెలలకు సంబంధించిన ఫీజులు తల్లుల ఖాతాలో వేస్తూ



ఫీజులు కట్టిస్తున్నాం. కేవలం ఫీజులే కాకుండా వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకువచ్చి పిల్లలకు బోర్డింగ్ ఉచితంగా అందిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 57 నెలలుగా విద్యాదీవెన, వసతి దీవెన అందిస్తున్నాం.

# గొడ్డలితో నరికారని జగన్ననకు ఎలా తెలుసు..ప్రశ్నించిన సునీత



న్యూఢిల్లీ : మార్చి 01 (తరణం బ్యూరో)మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆయన కుమార్తె నర్రెడ్డి సునీతా రెడ్డి పేర్కొన్నారు.నాన్న హత్య కేసులో న్యాయం కోసం ఐదేండ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ప్రజా కోర్టులో తీర్పు కావాలని కోరారు. నాన్నను గొడ్డలితో నరికారని జగన్ననకు ఎలా తెలుసు అని ఆమె ప్రశ్నించారు. మళ్లీ జగన్ననకు ఓటేస్తే.. ప్రజలకు కష్టాలు తప్పవు అని సునీతా రెడ్డి స్పష్టం చేశారు. షర్మిల మాత్రం తనకు మొదట్నుంచి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు.సాధారణంగా హత్య కేసులను నాలుగైదు రోజుల్లో ఛేదిస్తారు. నిందితులు ఎవరనేది నిర్ధారిస్తారు. కానీ వివేకానందరెడ్డి హత్య కేసులో ఐదేండ్లు అయినా ఇంకా ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. హత్య తర్వాత మార్చి 15, 2019న మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారు. రాత్రి 11:30 గంటలకు వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేశారని తెలిపారు. సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్యే ఉంటారు. మనం మాత్రం రియలైజ్ కాలేం. వివేకాను చంపిన వారిని వదిలిపెడితే ఏం సందేశం వెళ్తుంది..? సీబీఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తికావట్లేదు..? నాన్నను గొడ్డలితో చంపారనే విషయం జగన్ననకు ఎలా తెలుసు..? అది బయటకు రావాలని సునీత డిమాండ్ చేశారు.మా నాన్న హత్య కేసులో భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డి ప్రమేయం ఉందన్నారు. వాళ్లిద్దర్నీ జగన్ రక్షిస్తున్నారని ఆమె ఆరోపించారు. అవినాష్ రెడ్డికి శిక్ష పడాలి.. పడుతుంది. వంచన, మోసానికి పాల్పడ్డారు. తమ అన్న పార్టీ వైసీపీకి ఓటు వేయొద్దు.. ఇదే ప్రభుత్వం మళ్లీ వస్తే ఇంకా కష్టాలే అని చెప్పారు. ఇచ్చిన మాట మీద నిలబడుతా.. విశ్వసనీయత అంటూ జగన్ పదేపదే చెప్తున్నారు. కానీ ఈ చెల్లికి ఇచ్చిన మాటను ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పాలన్నారు. సొంతవాళ్లను సులువుగా అనుమానించలేం.. అందుకే జగన్‌ను కలిసినప్పుడు తనకు ఆయనపై అనుమానం రాలేదు. ఒక్కో వాస్తవం బయటకు వస్తుంటే నమ్మాల్సి వచ్చింది. ఈ హత్య కేసులో 8 మంది పేర్లు బయటకు వచ్చాయి. ఇంకా రాని పేర్లు చాలా ఉన్నాయి. జగన్ పాత్రపైనా విచారణ చేపట్టాలి.. ఒక వేళ నిర్దోషిగా తేలితే వదిలేయాలి. తప్పు చేసిన వారు మాత్రం తప్పించుకోకూడదని సునీత అన్నారు.

# సునీత ముసుగు నేటితో తొలగిపోయింది:

## సజ్జల




గుంటూరు: మార్చి 01 (తరణం బ్యూరో)వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే. మరి అలాంటప్పుడు ఈ కేసు కేసు గురించి సునీత ఆయన్ని ఎందుకు నిలదీయలేకపోయింది?అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాజాగా వివేకా కేసుపై సునీత చేసిన వ్యాఖ్యలకు శుక్రవారం సచివాలయం వద్ద సజ్జల మాట్లాడుతూ కౌంటర్ ఇచ్చారు."వైఎస్సార్సీపీకి ఆనాడు పూర్తి మెజార్టీ ఉంది. విజయమ్మను ఓడించాలనుకుని వివేకాను దగ్గరకు తీసుకున్నారు. అసలు వివేకా ఎమ్మెల్సీగా ఓడిపోవడానికి కారణం ఎవరు?.. చంద్రబాబు, బీటెక్ రవి కాదా?.. అలాంటి వ్యక్తులతో సునీత ఇప్పుడు ఎలా జట్టు కట్టారు?. సునీత ఈరోజు ముసుగు తీసేసింది. ఆమె ఎవరి ప్రతినిధో ఇవాళ తెలిసిపోయింది. ఆమె ఎవరికి కృతజ్ఞతలు తెలిపారో చూస్తే విషయం అందరికీ అర్థమవుతుంది. సునీత వ్యాఖ్యల్లో వాస్తవం లేదు. ఆమె మాటలకు తలా తోకా లేదు. సునీత మాటల వెనుక కుట్ర ఉంది. ఆమె వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు. చంద్రబాబు చేతిలో సునీత ఓ పావులా మారారు.... వివేకా హత్య జరిగింది చంద్రబాబు హయాంలోనే. నాలుగైదు రోజుల్లో తేలిపోవాల్సిన కేసు అని సునీతే అంటున్నారు. మరి అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబును సునీత అడగాలి కదా!. తండ్రిని నరికిన వాడిని సునీత అక్కున చేర్చుకోలేదా..?. ఇదంతా రాజకీయ కుట్రలో భాగమే. వివేకా కేసులో సునీత కుటుంబ సభ్యులపై కూడా అనుమానాలు ఉన్నాయి. విచారణ అన్నింటిపైనా జరుగుతుంది..వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గుండాలు, స్మగ్లర్లు అయితే.. ఇక్కడి నుంచి వెళ్లిన వాళ్ళని చంద్రబాబు తన పార్టీలోకి ఎందుకు తీసుకుంటున్నారు?. 24 సీట్లను పవన్ 240 సీట్లు అనుకుంటున్నట్టున్నాడు. తాడేపల్లి గూడెం సభ అట్టర్ ఫ్లాప్. తొలి సమావేశం తోనే టీడీపీ, జనసేన పొత్తు ఫెయిల్ అని తేలిపోయింది. కాపు నాయకులకే అర్థమైపోయింది పవన్ అందరిని మోసం చేశాడని. పోటీకి అభ్యర్థులు లేని పవన్ కల్యాణ్ ఎవరిని అధఃపాతాళానికి తొక్కుతాడు?. పదేళ్ల కిందట పార్టీ పెట్టిన పవన్ అసలేం సాధించారు" అని సజ్జల ప్రశ్నించారు.

# మహారాష్ట్రలో సీట్ల సర్దుబాటు కొలిక్కి.. కాంగ్రెస్‌కు 18 స్థానాలు

ముంబయి: మార్చి 01 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహారాష్ట్ర లో ప్రతిపక్షాల కూటమి మహావికాస్ అఘాడీ లో సీట్ల సర్దుబాటు అంశం కొలిక్కి వచ్చింది.మొత్తం 48 లోక్‌సభ స్థానాలకుగానూ ఉద్ధవ్ ఠాక్రే శివసేన20 స్థానాల్లో పోటీ చేయనుంది. కాంగ్రెస్ 18, శరద్‌పవార్ ఎన్సీపీ 10 చోట్ల అభ్యర్థులను బరిలో దించనుందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై అధికారికంగా కొద్ది గంటల్లో ప్రకటన వెలువడనుంది.ఈ మూడు ప్రధాన విపక్ష పార్టీల మధ్య సీట్ల పంపిణీపై కొద్దిరోజులుగా చర్చలు జరుగుతున్నాయి. 8 సీట్ల విషయంలో నెలకొన్న అనిశ్చితి ఇప్పుడు తొలగిపోయిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముంబయిలోని ఆరు లోక్‌సభ స్థానాల్లో నాలుగు చోట్ల శివసేన(యూబీటీ) పోటీ పడనుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ఎంవీఏ మిత్రపక్షమైన వంచిత్ బహుజన్ అఘాడీ రెండు స్థానాల్లో బరిలో నిలవనుంది. ఆ సీట్లు ఠాక్రే పార్టీ వాటా నుంచి వెళ్లనున్నాయి. పవార్ పార్టీ తనకు దక్కిన 10 స్థానాల్లో ఒకదాన్ని స్వతంత్ర అభ్యర్థితో పంచుకోనుందని సమాచారం



# పల్స్ పోలియో ను విజయవంతం చేయాలి

## మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి



రాజంపేట. మార్చి .1 (తరణం ప్రతినిధి)ఈనెల మూడవ తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో పల్స్ పోలియో పోస్టర్ ను స్థానిక వైద్య సిబ్బందితో కలిసి పోలా శ్రీనివాసులు రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పల్స్ పోలియో కు సంబంధించి 31 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున తల్లిదండ్రులందరూ 0.5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చెన్నకృష్ణ వైద్యులు డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ అశోక్ చైతన్య, బీపీ యూనిట్ సీనియర్ అసిస్టెంట్ ఉప్పు సిద్ధరామయ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ




పెండ్లి మరి, మార్చి,1( తరణం విలేకరి) నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్స్ పోలియో కార్యక్రమం డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు డాక్టర్ మాట్లాడుతూ పోలియో వ్యాధిని నిర్మూలన చేయాలంటే ఈ నెల 3 తేదీ పల్స్ పోలియో కార్యక్రమంలో పుట్టిన బిడ్డ నుండి 5 దు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా రెండు చుక్కలు చేయించాలి అంగవైకల్యం రాకుండా నివారించేందుకు ఈ రెండు పోలియో చుక్కలే దోహదపడతాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 43 బూతులు ఏర్పాటు చేయటం అలాగే ప్రతి బూతులో 4 చొప్పున ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ ,ఎం పి హెచ్ ఈ ఓ రామ ప్రతాప్, పీహెచ్ మార్గరెట్, ఎం పి హెచ్ ఎస్ రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ ,రేష్మ, ఫరూక్, అబ్దుల్లా, సరోజినీ ,మౌనిక ,సుబ్బయ్య, సుబ్బరామయ్య, రేవతి, సుహాసిని ,ఆశ వర్కర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు

# నిందితుడి పై పోక్స్ చట్టం కింద కేసు నమోదు..

## దిశా డి.ఎస్.పి సాయినాథ్



నెల్లూరు మార్చి 01(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని రామసాగరం గ్రామంలో ఏడో తరగతిని చదువుతున్న విద్యార్థినిపై ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు దిశ పోలీస్ స్టేషన్ డీ.ఎస్పీ సాయినాథ్ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబం నుండి వివరాలు సేకరించారు. సైదాపురం మండలంలోని రామసాగరం గ్రామానికి చెందిన ఓ చిన్నారి స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది.. ఈ నేపథ్యంలో భాగంగా విద్యార్థిని ఇంట్లో ఉన్న సమయంలో ఓ వ్యక్తి లైంగిక వేదింపులకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా.. వారు సైదాపురం పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు దిశ పోలీస్ స్టేషన్ డీ.ఎస్పీ సాయినాద్, సీఐ అజయ్ కుమార్ రామసాగరం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబంతో మాట్లాడారు.వారినుండి వివరాలు నమోదు చేసుకున్నారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారని పోలీసులు తెలిపారు. సైదాపురం లో ఐసీడీసి సీడీపీఓ లు బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం భారత దేశం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విద్యార్థులకు అవగాహన కల్పించిన అవసరం అంగన్వాడి కార్యకర్తలకు ఎంతైనా ఉంది. సైదాపురంలో ఐసిడిసి సిడిపిఓ సునంద ఏ గ్రామాల్లో స్కూల్ మహిళా లకు అవగాహన కల్పించకపోవడం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఈ విచారణలో సైదాపురం ఎస్ఐ విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు ఇచ్చిన ఇళ్లకు ఓ టి ఎస్ పేరుతో వసూలు చేయడం జగన్ రెడ్డికి తగదు

## జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మోసపూరితశీ మీడియా సమావేశంలో సీఎంపై ధ్వజమెత్తిన బత్యాల చంగల్ రాయుడు



రాజంపేట. మార్చి .1 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు పేదలకు ఉచితంగా మంజూరు చేసిన ఇళ్లకు ఇప్పుడు బలవంతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటిఎస్ పేరుతో లబ్ధిదారుల నుంచి ఒక్కొక్క ఇంటికి పదివేల నుండి 30 వేల రూపాయల వరకు ముక్కు పిండి వసూలు చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అప్పులు ఊబిలోకి నెట్టడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎంత మాత్రం తగదని, 2019 ఎన్నికల సమయంలో జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు దుయ్యపట్టారు. శుక్రవారం రాజంపేట లోని బత్యాల భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రతి ఏడాదికి ఐదు లక్షలు చొప్పున మొత్తం 25 లక్షలు ఇళ్లను నిర్మించి పేదలకు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు మాట మడమ తిప్పారని ఆరోపించారు. అదేవిధంగా టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చారని విమర్శించారు. ప్రస్తుతం రాజకీయ లబ్ధి కోసం ఊరికి దూరంగా ఉన్నటువంటి కొండలను అటువైపు సైతం నిబంధనలకు విరుద్ధంగా పిండి చేసి నివాసయోగ్యం కానీ భూములను చదును చేసి ఒక్కొక్కరికి ఒక సెంటు ఇంటి స్థలం ఇవ్వడం దారుణం అన్నారు. ఒక సెంటు లో ఇల్లు ఎలా నిర్మిస్తారని చంద్రబాబు నాయుడు ప్రశ్నిస్తే దానిని సెంటు నుంచి రెండు సెంట్లు కుదించి రెండు సెంట్లు స్థలాన్ని పేద ప్రజలకు ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుని వైసిపి నాయకుల చేత సుమారు 7000 కోట్లకు పైగా కుంభకోణాలు చేశారని తెలిపారు. బూడిద కల్పిన భారతి సిమెంటుతోనే ఇల్లు కట్టాలని లబ్ధిదారులపై ఒత్తిడి తేవడంతో వారు ఆ సిమెంట్ తో ఇల్లు నిర్మించుకోవడం వల్ల ప్రస్తుతం అవి కూలిపోతున్నాయని విమర్శించారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పేదలకు 12 లక్షల నాణ్యమైన ఇళ్లను కట్టిస్తే జగన్ హాయంలో అందులో 10% ఇల్లు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ 1.80 లక్షలతోనే పేదలు ఇల్లు కట్టుకోమని చెబుతున్నారని జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్రం తరపున ఒక రూపాయి కూడా లబ్ధిదారులకు మంజూరు చేయలేదని తెలిపారు. జగన్ రెడ్డి మాత్రం పలు ప్రాంతాల్లో ఐదు ప్యాలెస్ లు నిర్మించుకొని ఆయన వాడే బాత్రూం అంత విశాలమైన స్థలాన్ని కూడా పేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని ఇవ్వలేదని ధ్వజమెత్తారు. టిడిపి ఆవిర్భావం కు ముందు నాటి ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి నాలుగు తడికలు 6 వెదురు భూములు 20 తాటాకులు కట్టలు ఇచ్చి గుడిసెలు వేయించారని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే పక్క ఇల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. వైఎస్ ప్రభుత్వం కూడా అగ్గిపెట్టి లాంటి ఇల్లు నిర్మించుకోవాలని పేదలకు సూచించిందని తెలిపారు . కావున జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వలేదని చెప్పారు. ప్రజలందరూ ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడునీ ముఖ్యమంత్రి చేస్తే పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ తో కూడిన ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ సుధాకర్, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, ప్రతాప్ రాజు ,డిఆర్ఎల్ మనీ, కొల్లి రెడ్డయ్య నాయుడు, తుపాకుల అశోక్ , గుణకాల చిన్న, రామ్ గోవిందు, అబుబాకర్ మండెం, సంజీవరావు, రాంనగర్ నరసింహ, ప్రవీణ్ , టి ఎన్ ఎస్ ఎఫ్ వేణు గోపాల్, మంద శీను వాసులు, తిరుపాలు, జ్యోతి శివ, తేజాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి గారు



రాజంపేట.మార్చి.1 (తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గం టి సుండుపల్లి మండలం పి ఎన్ కాల్వ పంచాయతీ చెరుకువాండ్ల పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆలయ గుడి ధర్మకర్త పసుపులేటి కృష్ణయ్య, పి ఎన్ కాల్వ సర్పంచ్ పసుపులేటి నాగేంద్ర, గుడి కమిటీ సభ్యులు, ప్రజలు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) హాజరయ్యారు. ఆయనకు శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ గుడి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పూలు వర్షం కురిపిస్తూ బాణసంచా కాలుస్తూ, దప్పు వాయిద్యాలతో అడుగడుగునా నాయకులు ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు, ప్రజలు గుడిలో ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అంద చేసి, శాలువా వేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పి ఎన్ కాల్వ సర్పంచ్ పసుపులేటి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ రమణ, మాజీ సర్పంచ్ రాజగోపాల్, శేఖర్ రెడ్డి, మాచి రెడ్డి గారి పల్లి మాజీ సర్పంచ్ రాఘవ, మాల మహానాడు నాయకులు బండి ఈశ్వర్, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ఆలయ గుడి ధర్మకర్త కృష్ణయ్య వారి కుటుంబ సభ్యులు, ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్య ఏంటో చెప్పండి

## ప్రజా దర్బార్ లో వెల్లువెత్తిన వినతలు దక్షిణ ప్రజలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్




(విశాఖపట్నం.మార్చి01, తరణం ప్రతినిధి)సమస్య ఏంటో చెప్పండి...అంటూ ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ ప్రజలకు అండగా నిలుస్తున్నారు.ఏ.వీ.ఎన్ కళాశాల దరి జామియా మసీదు వద్ద మంగళవారం ముస్లింల కోసం నిర్వహించే ప్రత్యేక ప్రజా దర్బార్ లో వాసుపల్లి స్థానికులు నుండి వినతలు స్వీకరించారు.30, 36,37 వార్డు పరిధిలో ఉన్న వెల్లి వీధి జంక్షన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్యాణ మండపాన్ని ఐదు రెల్లి వీధులకు చెందిన గౌతం బాబా సేవా సంఘానికి మెయింటెనెన్స్ కు ఇవ్వాలని ఎమ్మెల్యేను కుల పెద్దలు అభ్యర్థించారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం,టిడ్కో, ప్రభుత్వ గృహ మంజూరు సమస్యలు,నూతన పెన్షన్లు వంటి అనేక ఫిర్యాదులు ప్రజల నుండి స్వీకరించారు.అలాగే వీధుల్లో విద్యుత్ లైట్స్ వెలగకపోవడం వంటి,మౌలిక వసతుల వంటి సమస్యలు కూడా వచ్చాయి.జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉంచడమే తమ లక్ష్యమని,అన్ని పార్టీలకు ఏజెండాలో ఉంటాయని వైసిపి ప్రభుత్వానికి మాత్రం ప్రజలే ఎజెండా అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్,వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్,స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %ఊ% జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

# అనువాదకునికి అభినందనలు




(విశాఖపట్నం.మార్చి01, తరణం ప్రతినిధి)కేంద్ర మత్స్య, పశుగణ,పాల ఉత్పత్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉత్పాదక మండలి వారు నిర్వహించిన "ఆంధ్రప్రదేశ్ మత్స్య వ్యవస్థాపక రంగంలో మార్కెట్ మెలుకవలు"అనే అంశంపై ఆంధ్ర యూనివర్సిటీ వైయస్సార్ మూర్తి స్టేడియంలో నిర్వహించిన "డిసిమినేషన్ వర్క్ షాప్" కి డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి.విజయ ప్రతాప్ అనువాదికులుగా (ఆంగ్లం నుండి తెలుగు భాషకు) ఎన్నికై, బాధ్యతను చక్కగా నిర్వహించినందుకు,డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయ బాబు మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ ఐ. క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ రవి బాబు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు, శామ్యూల్ దేవిద్రాజు,బి.లక్ష్మి ఆయనను అభినందించారు. ఈ డిసిమినేషన్ వర్క్ షాపులో అంతర్జాతీయ, జాతీయస్థాయి డెలిగేట్స్ పాల్గొని మత్స్య వ్యవస్థాపక మార్కెట్ రంగంలో వివిధ మెలకువలను హోల్ సేల్ వ్యాపారస్తులకు,రిటైల్ వ్యాపారస్తులకు శిక్షణ నిచ్చారు.ఈ వర్క్ షాప్ లో జాతీయ ఉత్పాదక మండల కి చెందిన అధికారులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు,దాదాపు 300 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు.

# ఆర్మీలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి...

## కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు మార్చి 1(తరణం బ్యూరో )భారత ఆర్మీలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయ పరిధిలో నెల్లూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, కర్నూల్, అనంతపురం, వైయస్సార్ కడప, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని అర్హులైన అభ్యర్థులు ఈనెల 22లోగా దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఏప్రిల్ 22న కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.వెబ్సైట్ ద్వారా అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్హతపై అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్/ స్టోర్ కీపర్ టెక్నికల్ (ఆల్ ఆమ్స్), 8, 10వ తరగతుల విద్యార్థతపై అగ్నివీర్ ట్రేడ్స్ మాన్ (ఆల్ ఆమ్స్) ఉద్యోగాలకు 17 1/2 నుంచి 21 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎంపికలు జరుగుతాయని, అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# పంట నమోదు, ఈ-కేవైసీ, సామాజిక తనిఖీలపై సమీక్ష.

## జిల్లా వ్యవసాయాధికారి చంద్రా నాయక్.



మదనపల్లె మార్చి 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణంలో అగ్రికల్చర్ ఏడి కార్యాలయంలో గురువారం వ్యవసాయ సిబ్బందితో జిల్లా వ్యవసాయాధికారి చంద్రా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా రబీ సీజన్ లో అన్ని ఆర్బీకేల పరిధిలో జరిగిన పంట నమోదు, ఈ-కేవైసీ, సామాజిక తనిఖీ కొరకు పంట నమోదు జాబితాల ప్రదర్శన, ఆర్బీకేల ద్వారా ఎరువుల అమ్మకం తదితర అంశాలపై వ్యవసాయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సంద్బంగా చంద్రా నాయక్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ కొరకు పంట నమోదు జాబితాలను ప్రతి ఆర్బీకేల పరిధిలో మార్చి1వ తేదీ నుండి 3 వరకు తప్పక ప్రదర్శించాలని, అలాగే 4,5వ తేదీలలో పంట నమోదు జాబితా విషయంలో ఎదేని పిర్యాదులు వున్నట్లయితే స్వీకరించాలని, ఈ అవకాశాన్ని రైతులు తప్పక ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి, నిమ్మనపల్లె వ్యవసాయ అధికారులు నాగ ప్రసాద్, మురళీమోహన్, ఝాన్సి మరియు మదనపల్లి డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.

# అన్నదానం పరబ్రహ్మస్వరూపం



ఒంటిమిట్ట మార్చి 01 తరణం విలేఖరి అన్నదానం పరబ్రహ్మస్వరూపమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు బాలరాజు శివరాజు ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులతో కలిసి అన్నదానం నిర్వహించారు. బాలరాజు శివరాజు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా గురువారం కడప చెన్నై ప్రధాన రహదారిపై గల ఒంటిమిట్ట బిజెపి కార్యాలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. పేదలకు ఆకలి తీర్చడంలో ఎంతో సంతోషం ఉంటుందని ఆయన తెలిపారు. అన్నదానం ఒక పవిత్ర సమర్పణ అని, ఆకలితో ఉన్న పేదవాడికి ప్రతి ఒక్కరూ తమ వంతు సాయంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షులు గంగిరెడ్డి, ప్రతాప్ రెడ్డి,సుబ్బారెడ్డి,కొండయ్య,రామయ్య, ఒంటిమిట్ట మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి





సిద్ధవటం మార్చి 01(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం ఎగువపేట లోని శ్రీ నలంద పాఠశాలలో విద్యా వైజ్ఞానిక సంబరాల్లో రెండవ సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి వారి గోల్ సాధించు కోవాలని తెలిపారు. అనేక మెలుకువలు వారికి తెలియజేసారు.వివిధ శ్లోకాలతో విద్యార్థులకు మంచి, చెడు గురించి వివరించారు. తల్లి,తండ్రి, పుట్టిన గ్రామం, చదివిన పాఠశాలల కు మంచిపేరు తేవాలని తెలిపారు.విద్యార్థులు ప్రాజెక్టులు చక్కగా రూపొందించారాని అభినందించారు.ఎ. పి జి . బ్యాంకు మేనేజర్ గంగాదేవి మాట్లాడుతూ స్కూల్ లెవెల్ నుండి క్రమశిక్షణ తో మెలగాలని విద్యార్థులు ప్రాజెక్ట్స్ రూపొందించడంవల్ల ఉజ్వలమైన భవిషత్ పెంపొందించుకుంటారని తెలియజేసారు. ఈ రెండవరోజు కార్యక్రమాన్ని అభార్కి శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు , సబ్ ఇన్స్పెక్టర్ , అక్షర స్కూల్ కరెస్పాండంట్ బాబు , ఆక్స్ఫర్డ్ స్కూల్ కరెస్పాండంట్ మాస్పెక్ ,ఎస్పీబివిడి సభా హైస్కూల్ కరెస్పాండంట్ మధుసూదన్ , మరియు జీవియస్ ఓరియంటల్ హైస్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున ఎస్పీబివిడి ,జీవియస్ స్కూల్, విద్యార్థులు మరియు పేరెంట్స్ 290మంది సందర్శించి ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు చాలా ఉపయోగంగా ఉన్నాయని విద్యార్థులకు ఎంతో ప్రయోజనమని ప్రశంశించారు. విచ్చేసిన అతిధులను శాలువా, మెమెంటో లతో స్కూల్ కరెస్పాండంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మరియు స్కూల్ డైరెక్టర్ పద్మావతి సత్కరించారు.

# విద్యార్థులకు వరం జగనన్న విద్యాదీవెన....

## జిల్లాలో 46648 మంది విద్యార్థులకు
## రూ. 35.73 కోట్లు విడుదల
## జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ,
## నెల్లూరు మేయర్ స్రవంతి



నెల్లూరు, మార్చి 1(తరణం బ్యూరో )విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాలో 46648 మంది విద్యార్థులకు రూ. 35.73 కోట్లు నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యాదీవేన నిధులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ , మేయర్ స్రవంతి, అధికారులు, విద్యార్థులు వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ అరుణమ్మ మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక కష్టాలతో తమ పిల్లలను ఉన్నత విద్య చదివించడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించేలా ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన పథకం విద్యార్థులకు ఓ వరంలా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2023-24 మొదటి త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు రూ. 708.68 కోట్ల ఫీజుల మొత్తాన్ని ముఖ్యమంత్రి జమ చేయడం చారిత్రాత్మక నేపద్యమన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించిన ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. జగనన్న విద్యాదీవెన ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యాభ్యసించి గొప్ప ఉద్యోగాలు పొంది తమ కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో లవన్న, సోషల్, బీసీ వెల్ఫేర్ అధికారులు రమేష్, వెంకటయ్య, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థనపై చంద్రబాబు నాయుడు పునరాలోచన చేస్తున్నారు.

## శంకర్ యాదవ్ వర్గం నేతలు వెల్లడి.
## వారం రోజుల్లో అధిష్టానం సానుకూల నిర్ణయం ప్రకటిస్తుందనే దీమా.
## శంకర్ యాదవ్ నిర్ణయమే శిరోధర్యామన్న నాయకులు.





మదనపల్లె మార్చి 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అభ్యర్థనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పునరాలోచన చేస్తున్నారని అ పార్టీ కి చెందిన ఆరు మండలాల కన్వినర్లు, సీనియర్ నాయకులు వెల్లడించారు. శుక్రవారం మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీ నందు గల శంకర యాదవ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన టిడిపి కన్వీనర్లు జిల్లా వెంకటరమణ, వై జి సురేంద్ర, బంగారు వెంకటరమణ, రెడ్డప్పరెడ్డి, నారాయణస్వామి రెడ్డి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ప్రతిపక్ష నాయకుడిగా అధికార పార్టీ నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొని పార్టీని ముందుకు నడిపించగలగాలని స్పష్టం చేశారు. తీరా ఎన్నికలు సమిపించిన సమయం లో పార్టీ కోసం కష్టపడిన వ్యక్తికి కాకుండా కొత్తవారికి అవకాశం కేటాయించడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై విజయవాడ కు వెళ్లి చంద్రబాబు నాయుడు ను కలుసుకున్న పార్టీ నాయకులతో శంకర్ యాదవ్ తోను మాజీ ముఖ్యమంత్రి అన్ని విషయాలను కూలంకుషంగా తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం అధినేత స్పందిస్తూ అన్ని విషయాలను పరిగణలోనికి తీసుకొని తిరిగి ఐవిఆర్ఎస్ ద్వారా పార్టీ శ్రేణులు మరియు ప్రజాభిప్రాయ సేకరణ చేసి వారం రోజుల్లో సానుకూలమైన ప్రకటన చేస్తామని చెప్పడం పట్ల తిరిగి తమ నాయకుడి కి అవకాశం ఇస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా కాకుండా అధిష్టానం పునరాలోచన చేసి మంచి నిర్ణయం తీసుకుంటుందని ధీమాను వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన భరోసా తోనే తాము తమ నాయకుడు అడుగుజాడల్లో నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. గడిచిన నాలుగున్నర ఏళ్ళ కాలంలో చాలా నష్టపోవడం జరిగిందని, అనేక కేసులు ఎదుర్కొన్నామని, ఆర్థికంగా చితికి పోవడమే కాకుండా జైలు జీవితము గడిపామని గుర్తు చేశారు. శంకర్ యాదవ్ ను పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తే తాము కలిసి పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో ఎన్నికలకు సంసిద్ధం చేసి గెలుపు దిశగా అడుగులు వేస్తున్న సమయంలో అభ్యర్థిని మార్పు చేయడం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా ఐకమత్యంతో ఏకతాటిపై నడిచి శంకర్ యాదవ్ ను గెలిపించుకోవడానికి కలిసికట్టుగా పనిచేస్తా మన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప, ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, రమణ మూర్తి, ఎస్టీ సెల్ నాయకులు నటరాజ నాయక్, మనోహర్ నాయక్, శ్రీనివాసులు, మరియు నియోజకవర్గం లోని సర్పంచులు, మాజీ సర్పంచులు, యూనిట్ ఇంచార్జ్ లు , క్లస్టర్ ఇంచార్జ్ లు గ్రామ కమిటీ సభ్యులు తెలుగు యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో న్యాయ సాధన సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## కార్లు,బస్సులలో వందలాది గా వెళ్లిన
## కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.
## మదనపల్లె పట్టణంలో భారీ ప్రదర్శన.



మదనపల్లె మార్చి 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలమ్మ తలపెట్టిన న్యాయ సాధన సభను విజయవంతం చేయడానికి మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళారు. శుక్రవారం స్థానిక ఇందిరా నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మెట్రో కాంప్లెక్స్, టిటిడి కళ్యాణ మండపం, సంత రోడ్డు మీదగా బెంగుళూరు బస్టాండు ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు బాణాసంచా కాల్చుతూ ప్రదర్శన గా చేరుకున్నారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం తిరుపతి కి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె నుండి ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభలో పాల్గొన దానికి పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరుగుతొందని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సచిన్ పైలెట్ విచ్చేస్తారని వెల్లడించారు. మదనపల్లె నియోజకవర్గం నుండి 10 కార్లు, 9 బస్సులలో వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్తున్నామని వివరించారు. షర్మిలమ్మ న్యాయ సాధన సభ విజయవంతం చేయడంలో మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యేక హెూదాకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మొట్టమొదటి అంశంగా ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హెూదాను సాధించడంలో విఫలం చెందిందన్నారు. మదనపల్లె అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో పని చేస్తుందని వెల్లడించారు.

02.03_Thur-Tharanam 1-8.qxd 3/1/2024 6:45 PM Page 4



# విద్యార్థులకు బహుమతి ప్రధానం

ఒంటిమిట్ట మార్చి 01 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతి హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ ఘనంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి శుక్రవారం బహుమతి ప్రధానం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ గెలుపు, ఓటమిలు సహజమని వాటిని ప్రామాణికంగా తీసుకోకూడదని అన్నారు. విద్యార్థులను చిన్నతనం నుండి అన్ని రకాల పోటీ పరీక్షలలో పాల్గొనిలా చూడాలన్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థులలో భయం పోతుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి నమూనాలను తయారు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థులు జ్ఞాన జిజ్ఞాస పెరిగి భవిష్యత్తులలో విజ్ఞాన రంగంలో నూతన ఒరవడిని సృష్టించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దీనితో భారతదేశం ప్రపంచంలోనే శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు అవకాశము కలుగుతుందని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థుల కొరకు నిర్వహించి వారిని భావి భారత శాస్త్రవేత్తలుగా రూపొందించాల్సిన అవసరం

ఉందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుతుందని, మేధోశక్తి అభివృద్ధి



చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు సురేష్, పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో ను విజయవంతం చేద్దాం

### .డాక్టర్ శ్రీధర్



రాయచోటి మార్చి01 తరణం ప్రతినిధి పల్స్ పోలియో ను విజయవంతం చేద్దామని కురబలకోట మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మార్చి 3వ తేదీ ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5సం లోపు పిల్లలందరికీ నిర్దేశించిన పోలియో చుక్కలు బూత్ లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అన్నారు. మండల వ్యాప్తంగా 35 పోలియో చుక్కల బూత్ లు ఏర్పాటు చేశామని ఇప్పటికే ఈకార్యక్రమంలో పాల్గొను వైద్య ఆరోగ్య, విద్యా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి వాలంటీర్లు కు శిక్షణ ఇచ్చామన్నారు.ఒకవేళ 3వ తేదీ ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోనట్లైతే 4 మరియు 5 తేదీలు అనగా సోమ, మంగళవారం లలో సంబంధించిన బూత్ సిబ్బంది ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. కావున ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పోలియో లేని సమాజ స్థాపనకు సహకరించాలని కోరారు.

# రాష్ట్రంలో వైసిపి పాలన అంతమొందించాలి

### పోతుగుంట రమేష్ నాయుడు



రాయచోటి. మార్చి .1 (తరణం బ్యూరో )రాష్ట్రంలో వైసీపీ పాలన అంతమందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాయచోటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ వైసిపి పాలన అంతమొందించాలని అన్నారు .అధికారంలోకి రాక ముందర వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ నేను ఉన్నాను నేను విన్నాను నేను కన్నాను అని చెప్పి కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క వర్గానికి న్యాయం చేసిన పాపాన పోలేదన్నారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి మాట తప్పారనీ, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 తర్వాత క్యాలెండర్ మారుతుంది గాని జగనన్న ఏది మాది జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులు ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారన్నారు. రైతులకు రాయలసీమలో ఇన్పుట్ సబ్సిడీ డ్రిప్ ఇరిగేషన్ కి ఇస్తానని చెప్పి ఒక్కసారి కూడా ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటనీ, అలాగే మహిళలకు రాష్ట్రంలో రక్షణ కరువైందన్నారు .ముఖ్యంగా దళితులకు ఎస్సీలకు బీసీలకు వారి సబ్ ప్లాన్ నిధులు కూడా పక్కదారి పట్టించి నీ యొక్క పబ్లిసిటీ కే ఉ పయోగించుకున్నావని, వారి అభివృద్ధికి ఏమాత్రం మీరు తోడ్పడలేద న్నారు. అలాగే మన అన్నమయ్య జిల్లా పార్లమెంటు సభ్యులు రెండు పర్యాయాలు అవకాశం కల్పించిన ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి పనిచేయకపోగా మరొకసారి అవకాశం ఇవ్వమని చెప్పి ప్రజలను ఏ ముఖం పెట్టుకొని అడుగుతున్నావన్నారు. మిథున్ రెడ్డి రాజంపేట పార్లమెంటుకు పట్టిన దరిద్రమని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు గంగిరెడ్డి మాట్లాడుతూ రాయచోటి ప్రాంతం పేరుకే జిల్లా అయింది కానీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఈ ప్రాంత ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కేంద్రం ఇచ్చిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి 376 కోట్ల రూపాయల నిధులను కూడా సక్రమంగా వినియోగించుకోలేక, నిధులు తిరిగి వెళ్లిపోవడం చాలా సిగ్గుపమాలిన చర్య అన్నారు. అలాగే రాయచోట్లో కనీస మౌలిక వసతులు ఆయన రోడ్లు డ్రైనేజీ త్రాగునీరుకు ఏమి చర్య తీసుకోలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనం బాలాజీ, జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి వెంకటేష్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఓం ప్రసాద్ యాదవ్, బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ కుమార్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మాదా రమేష్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరామరాజు, బిజెపి నాయకులు జై చంద్ర నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ శ్రీనివాస్ సతీమణి మృతికి సాయినాథ్ శర్మ సంతాపం

### అంత్యక్రియలకు 20వేల ఆర్థిక సహాయం

### లక్ష్మీదేవి మృతి చాలా బాధాకరం



కమలాపురం, మార్చి 1(తరణం విలేకరి)వైయస్సార్ కడప జిల్లా ఆంధ్ర జ్యోతి ఏబీఎన్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ సతీమణి లక్ష్మీదేవి ఆకస్మికంగా మృతి చెందడంతో శు క్రవారం సాయంత్రం లక్ష్మీదేవి మృతదేహం పై సాయినాథ్ శర్మ పూలమాలవేసి సంతాపం ప్రకటించి శ్రీనివాస్ ను ఓదార్చారు. రిపోర్టింగ్ రంగంలో గత మూడు దశాబ్దాలుగా ఎనలేని సేవలు చేస్తున్న శ్రీనివాస్ కుటుంబానికి ఇటువంటి విపత్కర పరిస్థితి రావడం విచారకరమన్నారు. లక్ష్మీదేవి అంత్యక్రియలకు సాయినాథ్ శర్మ 20 వేల రూపాయలు అందించారు. భగవంతుడు లక్ష్మీదేవి ఆత్మకు శాంతి చేకూర్చి శ్రీనివాస్ కుటుంబానికి మనోబలం మనోధైర్యం ఇవ్వాలని కోరారు

# మానవసేవయే మాధవసేవ గా స్ఫూర్తిని చాటిన డ్యాన్స్ రెడ్డెప్ప.

### చైతన్య సర్వీస్ సొసైటీ లో ఘనంగా జన్మదిన వేడుకలు.

### చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ.

మదనపల్లె మార్చి1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు, టిడిపి జిల్లా సాంస్కృతిక కళల విభాగం అధ్యక్షులు డ్యాన్స్ రెడ్డెప్ప జన్మదిన వేడుకలు శుక్రవారం మదనపల్లి పట్టణం దేవత నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి మానవసేవయే మాధవసేవ అనే స్ఫూర్తిని చాటి చెప్పారు. ఈ సందర్భంగా గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించడం, పిలిస్తే పలికే వ్యక్తిత్వం, కలుపుగోలుతనం డాన్స్ రెడ్డెప్ప సొంతమని కితాబునిచ్చారు. సేవా కార్యక్రమాలలోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. టిడిపి సాంస్కృతిక, కళల విభాగాన్ని బలోపేతం చేయడంలో నిర్విరామ కృషి చేస్తున్నారన్నారు. సేవా గుణం కలిగిన ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ చైతన్య సంస్థ చిన్నారుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులు లేని, కల్మష మెరుగని చిన్నపిల్లలను అక్కున చేర్చుకుని వారి అలనా పాలనా చూస్తున్న చైతన్య సంస్థ నిర్వాహకుల సేవలు అమోఘమన్నారు. భవిష్యత్తులో చైతన్య సంస్థకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రీన్






హార్ట్ సొసైటీ సభ్యులు, టిడిపి నాయకులు, మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనా భాస్కర్, నక్కింటి మోహన్, రెడ్డిశేఖర, ప్రభాకర్, జయ, బాలమాలి శేఖర్, హనుమంతు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నాగరాజు, ప్రశాంత్, నాగేంద్ర నాయక్, శ్రీనివాసులు, సీబీన్ రెడ్డి శేఖర్ లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు




కమలాపురం, మార్చి 1(తరణం విలేకరి) శుక్రవారం ఉదయం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభ మయ్యాయి.కమలాపురం లో రెండు కేంద్రాలను 1 ప్రైవేట్ ,1 ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశారు. మొత్తం 430 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా ఇందులో మొదటి రోజు 396 మంది హాజరు కాగా 34 మంది గైర్హాజరు అయ్యారని ఎక్జామ్ చీఫ్ చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు.కాగా శనివారం నాడుద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు 14416 లేదా 1800914416 నంబర్ కు సంప్రదించ వచ్చు.

# పశ్చిమ బెంగాల్ లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి..

### బిజెపి ఆధ్వర్యంలో నిరసన.

మదనపల్లె మార్చి 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పశ్చిమ బెంగాల్ లో ప్రస్తుత పరిస్థితులు దేశ విభజన కాలం నాటి భయానక పరిస్థితులను తలపిస్తు న్నాయని, ప్రజలను రక్షించాల్సిన వారే కుట్రలకు పాల్పడుతున్నారని మదనపల్లె పట్టణ బిజెపి అధ్యక్షుడు బర్నేపల్లె రవి కుమార్ అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక చిత్తూరు బస్టాండ్ నందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో బర్నే పల్లి రవి కుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్య ఎంత దారుణంగా ఉందో సందేష్ఖాలీ లో జరిగిన సంఘటనలు తెలియజేస్తున్నాయిని పేర్కొన్నారు. రాజంపేట బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి మాట్లాడుతూ కొన్ని నెలలుగా సందేశ్ఖలీ గిరిజనులపై అకృత్యాలు జరుగుతుంటే మమతా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించిందని, సందేశ్ఖలి గ్రామంపై తృణమూల్ నాయకుడు షేక్ షాజహాన్, అతని అనుచరులు దాడులు చేశారన్నారని, మహిళలపై ఇష్టానుసారంగా లైంగిక దాడులకు పాల్పడ్డారని, వారి పొలాలను ఆక్రమించు కున్నారని ఆరోపించారు. షాజహాన్ పై అప్పటికే 1,250 ఫిర్యాదులు ఉన్నాయి, అందులో 400 లకు పైగా భూ ఆక్రమణలకు సంబంధించినవేనని షాజహాన్, అతని అనుచరులు లైంగిక దాడులకు పాల్పడినట్లు 50 మంది మహిళలు జాతీయ గిరిజన కమిషన్‌కు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. టీఎంసీకి వ్యతిరేకంగా ఓటు వేసినందుకు పేద గిరిజన కుటుంబాల నుంచి ఉపాధి వేతనాలను బలవంతంగా లాక్కున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయిని గుర్తు చేశారు. పోలీసులను ఆశ్రయిస్తే వారు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఉచిత సలహాలిస్తున్నారని నిప్పులు చెరిగారు. అమాయకులైన గిరిజనుల మీద మమతా



ప్రభుత్వం చేస్తున్న ఈ హింసాత్మక దాడులను బిజెపి ఖండిస్తోందని, నెలల తరబడి దాడులు జరుగుతున్న మమతా ప్రభుత్వం నిద్ర పోతోందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కోసురు భవాని, మురళీ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్, కొండయ్య, దివాకర్, గణపతి, శంకర్, రెడ్డి, బుజ్జి, విజయ్, మల్లికార్జున, వెంకటేష్ రెడ్డి, సీనియర్ నాయకులు పూల నాగరాజు, క్రిష్ణయ్య వర్మ, వెంకటేష్, వేణుగోపాల్, శ్రీరాములు, శబరినాథ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 20 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీ లోకి వలస



కమలాపురం, మార్చి 1(తరణం విలేకరి)కమలాపురం పట్టణంలో 15వ కౌన్సిలర్ పరిధిఎద్దు సమాధివీధిలో వైసీపీ పార్టీ వీడిన కొట్టం శంకర్ రెడ్డిఆధ్వర్యంలో మరో20 కుటుంబాలు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.వారందరిని సాదరంగా పార్టీ కండువావేసి పుత్తా ఆహ్వానించారు. అనంతరం నగర పంచాయతీ 14 ,15 , 17 కౌన్సిలర్ల పరిధిలోబాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటికి వివరించారు.ఈ కార్యక్రమంలోయువనాయకులుజిపుత్తా చైతన్యరెడ్డి,పుత్తా సాయి నరసింహారెడ్డి,పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

02.03_Thur-Tharanam 1-8.qxd 3/1/2024 6:45 PM Page 5



# నిద్ర మత్తులో ఉన్న మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

## అవినీతిలో మునిగిన టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు
## కేసీఆర్ ప్రభుత్వం ఉందనే భావనలో అధికారులు
## కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ బదునం చేస్తున్న రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు

శేరిలింగంపల్లి, మార్చి 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు నిద్ర మత్తులో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ నేతల పైరవీలు, ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలు ఇప్పుడూ ఇంకా కొన సాగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో అధికారం మారినప్పటికీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జంట సర్కిల్ పరిధిలో చందానగర్, శేరిలింగంపల్లి నియోజకవ ర్గాలు ఉండడంతో ఇంకా వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఒకవైపు కాంగ్రెస్ నాయకులు చెరువుల కబ్జాలపై పర్యటనలు చేసినప్పటికీ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జంట సర్కిల్ అధికారులు నిద్ర మత్తు వీడలేకపోతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అవినీతి తిమింగలాలుగా అవతారమెత్తి అక్రమార్కులకు వంత పాడుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రాంతంలో అక్రమంగా రోడ్లు, నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఇలా ఎక్కడ పడితే అక్కడ అక్రమార్కులు భూమి కబ్జా చేసి అడ్డగోలుగా లంచాలు సమర్పించి అనుమ తులు పొంది అక్రమ నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఇటు హైదరా బాద్ మున్సిపల్ యాక్ట్ 1955, ఫైర్ సేఫ్టీ నియమ నిబంధాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. కొందరు అక్రమార్కులు. లంచాలకు అలవాటు పడ్డ చైన్మేన లతో సహా టౌన్ ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్, డిప్యూటీ కమిషనర్ లు



అక్రమ నిర్మాణాలకు వంత పాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అక్రమ కట్టడాలు, కబ్జాలను ప్రోత్సాహిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని పలు ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని గ్రహించి ప్రస్తుత ప్రభుత్వ అక్రమాలను అరి కట్టాలని అధికారులను పలు మార్లు హెచ్చరించినా లంచాలకు మరిగిన సదరు అధికారులు ప్రభుత్వ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. మున్సిపల్ సీనియర్ అధికారులు, ప్రభుత్వం దీనిపై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడుతున్న సంబంధిత అధికారులను డిస్మిస్ చేసి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# షట్పల్లి పంచాయతీ గ్రామాల సందర్శన



ఖానాపూర్ (పెంబి) మార్చ్ 1(తరణం బ్యూరో) పెండ్లి గిరిజన మండలంలోని షేట్ పల్లిగ్రామపంచాయతీ గ్రామాలను మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు సందర్శించారు గ్రామాల్లో గల పారిశుద్ధాన్ని సమీక్షించి పరిస్థితుల్ని ప్రజలకు వివరించారు పంచాయతీలో రోడ్లకు ఇరువైపులా గల చెట్లను కాపాడ్డానికి ఎప్పటికప్పుడు నీటి సరఫరా చేయాలని ఆదేశించారు అదేవిధంగా చెత్తాచెదారాన్ని శుద్ధి చేసే కేంద్రాన్ని సందర్శించిపలు సూచనలను పంచాయతీ సెక్రటరీ గ్రామస్తులకు రత్నాకర్ రావు వివరించారు ప్రతి శు క్రవారం మండలంలోని గ్రామపంచాయతీలను సందర్శించడం జరుగుతుందని తెలిపారు

# ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

## .గోదావరి అంజిరెడ్డి

పఠాన్ చేరు, ఫిబ్రవరి 01 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని పటేల్ గుడాలో ప్రధాన మంత్రి బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంటు ఇంచార్జి లక్ష్మీనరసయ్య విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మార్చి ఐదు న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ రూపేష్ పరిశీలించడం జరిగిందని. అదేవిధంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు సభను విజయవంతం చేయవలసిందిగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరు రాజశేఖర్ రెడ్డి, పఠాన్ చేరు నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు వర్మ, పఠాన్ చేరు పట్టణ అధ్యక్షులు నరేష్, బీజేవైఎం అధ్యక్షులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# విశాల్ మేఘ మార్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న..రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి, మార్చి 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మేఘ మార్ట్ ప్రారంభోత్సవంలో ప్రొపరేటర్ సి.యాదగిరి గౌడ్, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఏళ్ళేష్, శశాంక్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.విశాల్, సి.యాదగిరి గౌడ్ దంపతులు, రవి, ప్రముఖ రాజకీయ నాయకులు, మాల్ ఇంచార్జి, మేనేజర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముత్యాల పోచమ్మ 18వ వార్షికోత్సవం



ఖానాపూర్ మార్చ్ 1(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని గౌతమి గోదావరి నది పశ్చిమ తీరంలో గల ఆపదలు తీర్చే అమ్మ ముత్యాల పోచమ్మ 18వ వార్షికోత్సవం శనివారం జరగనుంది ఉదయం నుంచి ప్రారంభించబడి సాయంత్రం వరకు ప్రత్యేక మహాగణపతి సహిత గౌరీ పూజ పుణ్యా వచనం రక్షాబంధనం మహాబలాభిషేకం కర్కరి అంకురార్పణ వాస్తు నవగ్రహ యోగిని క్షేత్రపాలక సర్వతోభద్ర మండల స్థాపనము అమ్మవారి బోనాల ఊరేగింపు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ లో గలకార్యక్రమానికి మహాచండి ఉపాసకులు బ్రహ్మశ్రీ పాలెం మనోహర శర్మ భాగ్యనగరం ఆధ్వర్యంలో జరుగగా, ఆలయ అర్చక పండితులు నిమ్మగడ్డ శరత్ చంద్ర శర్మ నిర్వహిస్తారని అన్నారు అతి పురాతనమైన ఆలయాన్ని 18 సంవత్సరాల క్రితం మాజీ సర్పంచ్ మాజీ మార్కెట్ చైర్మన్ దంపతులు కల్వకుంట్ల రత్నకుమారి నారాయణల ఆధ్వర్యంలో పునర్నిర్మింపబడి అఖండ పూజలు అందుకొని గ్రామాన్ని సౌభాగ్యంలో నడిపిస్తున్న ముత్యాల పోచమ్మ కార్యక్రమానికి భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీకోరుతున్నారు

# మున్సిపల్ పనులు వసూలు చేస్తున్న సిబ్బంది





ఖానాపూర్ మార్చ్1(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ లో పేరుకుపోయిన ఇంటి పన్ను నీటి పన్ను వ్యాపార పనులను సంబంధ సంబంధిత సిబ్బంది మద్దెల సంతోష్ ఇరగొని రమేష్ గౌడ్లు వసూల్ చేస్తున్నారు పన్నుల్లో 90% వడ్డీ మాఫీ చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని వ్యాపార సంస్థలు ఇంటి యజమానులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ఆదేశాల మేరకు వసూలు పూర్తి చేస్తున్నామని వార్డు అధికారి సంతోష్ సిబ్బంది రమేష్లు అన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా....

## బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి...

నిర్మల్ మార్చ్1(తరణం బ్యూరో) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాబోయే అసెంబ్లీ సమావేశాలలో జర్నలిస్టుల సమస్యలపై బిజెపి తరపున పోరాటం చేస్తామని బిజె ఎల్పీ నేత నిర్మల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంక గారి భూమయ్య ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిజె ఎల్పీ నేతగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, గుమ్ముల అశోక్, దాసరి వేణుగోపాల్, మనోజ్, జిల్లా సహ కార్యదర్శిని పోశెట్టి,



కార్యవర్గ సభ్యులు రవి కుమార్, ప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చైర్మన్ వైస్ చైర్మన్ లకు సిబ్బంది సన్మానం





ఖానాపూర్ మార్చ్1(తరణం బ్యూరో)ఖానాపూర్ మున్సిపల్ కు కొత్తగా ఏంపిక అయిన చైర్మన్ చిన్నం సత్యం వైస్ చైర్మన్ కావాలి సంతోష్ లను మొదటిసారిగా మున్సిపాలిటీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా సిబ్బంది ఘనంగా సన్మానించారు ఇందులో మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది కౌన్సిలర్ లు నాయకులు జన్నరాపు విజయలక్ష్మి శంకర్ నాయిని స్రవంతి సంతోష్ పరిమి లతా సురేష్ అఫ్రిన బేగం అమానుల్లా ఖాన్ కుర్మా శ్రీనివాస్ ఫజియా బేగం షబ్బీర్ పాషా కో ఆప్షన్ సభ్యులు బండారి కిషోర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ కంఠం రవి పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అధికారంలోకి తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి

## -తెలుగుదేశం పార్టీకి అండగా కడప మైనార్టీలు
## - తెలుగుదేశం పార్టీ నాయకులు
## చెన్నంశెట్టి మురళీకృష్ణ

కడప మార్చి 01 (తరణం బ్యూరో) రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి 175 సీట్లు గెలవబోతుందని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని చెన్నం శెట్టి మురళీకృష్ణ అన్నారు . గత 25 రోజులు గా వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి పై అసభ్య పదజాలంతో మాట్లాడారని వైసిపి నాయకులపై చెన్నంశెట్టి మురళీకృష్ణ మండిపడ్డారు. వైసిపి పార్టీకి మహిళలను ఏడిపించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని చరిత్రలో మహిళలను ఏడిపించిన ఏ ఒక్కరుకూడా బాగుపడలేదని వైసిపి పార్టీ నాయకులకు హితబోధ చేశారు. వైసిపి లో భూ కబ్జాదారులకు ఒకటే చెప్తున్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కడప నగరంలో భూ మాఫియా ను లేకుండా చేస్తామన్నారు.సంఘటన జరిగిన ఇన్ని రోజుల తర్వాత వైసిపి పెద్దలు టిటిడి బోర్డు మెంబర్ అయినటువంటి మాసిమ మాబాబుకు కార్పొరేటర్లుకు ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని చెన్నంశెట్టి మురళీకృష్ణ ప్రశ్నించారు. హిందువుల మనోభావాలు మైనార్టీల మహాభావాలు దెబ్బతినే విధంగా మాసీమాబాబు మాట్లాడం ఆయనకు తగదని మండపడ్డారు . కడప నగరంలో హిందూముస్లింలు అన్నదమ్ములుగా ఉన్నారన్నారు అన్నదమ్ముల మధ్య





చిచ్చు పెట్టి తమాషాలు చూస్తున్నా వైసిపి పార్టీకి కడప ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు . మీరు మీ కార్పొరేటర్లుకు షర్టు మడత పెట్టే విధంగా వైసీపీ పార్టీని ప్రజలు మడత పెడతారని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి రవీంద్ర, తెలుగుదేశం పార్టీ మూడో డివిజన్ ఇన్చార్జ్ గంప వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ సోమవంశీ క్షత్రియ సంఘ సన్మానం




ఖానాపూర్ మార్చ్ 1(తరణం బ్యూరో) ఖానాపూర్ మండల తాసిల్దారుగా నూతనంగా విచ్చేసిన మామిడి శివరాజ్ ను శోభ వంశీయ క్షత్రియ కత్రి పత్రిక సంఘం శుక్రవారం సన్మానించింది ఈ కార్యక్రమంలో సమాజ అధ్యక్షులు అల్జా పూర్ గంగ మోహన్ ప్రకాష్ విశ్వనాథం రమేష్ శ్రీనివాస్ రవి లక్ష్మీనారాయణ హరి నందకిషోర్ పవన్ రాజు శంకర్ లోకేష్ తదితర కుల సంఘ సభ్యులు కార్యాలయంలో పాల్గొని సత్కరించారు

# రంజాన్ లో అన్ని వార్డుల్లో వసతులు కల్పించాలి



ఖానాపూర్ మార్చ్ 1(తరణం బ్యూరో)ఇనెలలో రంజాన్ ఉపవాసాలు ప్రారంభం కానున్న దృశ్య ఖానాపూర్ పట్టణం లోనీ అన్ని వార్డులవీధుల్లో త్రాగునీరు, విధి దీపాలు,పారిశుద్ధ్యఏర్పాట్లు చేయాలని ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణకు మున్సిపల్ కార్యాలయం లో వినతిపత్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ లు అఫ్రీన్ బేగం పౌజియ బేగం ల ఆధ్వర్యంలో అమనుల్లా ఖాన్ షబ్బీర్ పాషా లు అందించారు మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ పర్యవేక్షణ లో అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు అలాగే ఇదే మాసం లో జరగనున్న మహాశివరాత్రి సైతం ఏర్పాట్లు చేయాలనీ కోరారు

# మహాశివరాత్రికి వసతులు ఏర్పాటు చేయాలి

ఖానాపూర్ మార్చ్ 1(తరణం బ్యూరో)మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఖానాపూర్ పట్టణంలోని ఉత్తరవాహిని గోదావరి నది తీరం వద్ద మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ సత్యం కమిషనర్ మనోహర్ గౌడ్ ను కోరుతున్నారుమహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మార్చ్8 శుక్రవారం న ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని గోదావరి నది తీరం వద్ద పారిశుద్ధ్య పనులు, వృద్ధులు వికలాంగుల కోసం హ్యాండ్షేవర్ల ఏర్పాటు త్రాగునీరు, దుస్తులు మార్చుకోవడానికి సైడ్ వాల్ టెంట్ తాత్కాలిక షెడ్లు ల ఏర్పాటు చేసి పూర్తిస్థాయి మౌలిక వసతులను ప్రత్యేక చొరువ చూపించి తగిన విధంగా ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్లుజన్నరపు విజయలక్ష్మీ శంకర్ నాయిని స్రవంతి సంతోష్పరిమిలత సురేష్ కుర్మా శ్రీనివాస్ బండారి కిషోర్ కోఆప్షన్ సభ్యులు తదితరులు ఉన్నారు

# మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన



ఖానాపూర్ మార్చ్ 1(తరణం బ్యూరో)ఖానాపూర్ మండలము మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. 6 నుండి 9వ తరగతుల విద్యార్థులు వివిధ అంశాలలో చేసిన ప్రాజెక్ట్ లు ఆలోచింప చేసే విదంగా ఉన్నాయి. జంతువుల ఊపిరితిత్తుల పనితీరు, గ్రహాల గమనం,కోతులతో పాటు వన్య ప్రాణుల వల్ల పంట పొలాలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడడము,రాకెట్ దూసుకెళ్లే విధానము తో పాటు పలు అంశాలలో 50 వర్కింగ్ మోడల్స్ విద్యార్థులు తయారుచేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి, బోనగిరి నరేందర్,తొంటి శంకర్,కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,కందూరి శ్రీనివాస్,పుప్పాల స్వప్న,గంగాధర్,రమేష్,మారుతి, అఖిల తదితరులు పాల్గొన్నారు

# జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

రాయచోటి మార్చి01 తరణం ప్రతినిధి అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం శిభ్యాల వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమ శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యన్.కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ శిబిరంలో డియంహెచ్ఓ సిబ్బంది చేస్తున్న రక్తపరీక్షలు, కంటి పరీక్షలు, వైద్యులు చేస్తూన్న క్లినికల్ పరీక్షలు, మందులు మాత్రలు పంపిణీ చేయడం పరిశీలించారు.అలాగే ఆరోగ్యశ్రీ కార్డులు గురించి, ఎంత మందిని రెఫరల్ చేసారనే తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని రాయచోటి మండల అభివృద్ధి అధికారి సురేంద్ర నాథ్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం ద్వారా ఉచితం పరీక్షలు, వైద్యం, అవసరమైన మందులు మాత్రలు తీసుకోని వైద్యుల సలహాతో అనారోగ్యాన్ని నయం చేయించుకోవాలని కోరారు.ఆ తర్వాత రోగ గ్రస్తులకు ప్రత్యేక సంచికలో మందులు, మాత్రలు, రిపోర్టు పెట్టి అందజేసారు.ఈ కార్యక్రమంలో యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.జ్యోతి, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ రెడ్డి నరేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, అప్తమాలజీ ఆఫీసర్ కల్పన, మహిళా హెల్త్ సూపర్వైజర్




జి.రవణమ్మ,ప్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి,డి.రామచంద్ర, ఫార్మసిస్టు యల్ . గంగాధర్,స్థానిక శిభ్యాల వైయస్సార్ సిపి నాయకులు నాగేశ్వర, షేక్ షామద్, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ యంయల్ హెచ్ పి శిరీషా, ఏయన్ యంలు వి.సరస్వతి,యం.అంజనమ్మ తదితర ఆరోగ్య సిబ్బంది,104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు మూసేసింది జగనే...

## 2024లో ఖచ్చితంగా టీడీపీ ప్రభుత్వందే అధికారం

## మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర

నెల్లూరు మార్చి 1(తరణం బ్యూరో )నెల్లూరు నగరం 44వ డివిజన్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీసింధూరకి ఘన స్వాగతం పలికిన నాయకులు, ప్రజలు

నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన...అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసి వేయడం దారుణమని...మాజీ మంత్రి, నెల్లూరు సిటీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర మండిపడ్డారు. నెల్లూరు నగరం 44వ డివిజన్లోని శివ ప్రియ హోటల్, వెంకటరమణ హోటల్ ఆపోజిట్ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధూర పాల్గొన్నారు. ముందుగా డివిజన్లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆమెకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సింధూర నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి డివిజన్లోని ప్రతీ ఇంటికి, షాపుకెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మాజీ మంత్రి నారాయణ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. గడిచిన ఐదేళ్లుగా ఏం అభివృద్ధి జరగలేదన్న విషయాన్ని కూడా ఆమె వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి... మా నాన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ సింధూర మాట్లాడుతూ..టీడీపీ ప్రభుత్వం నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. 2014 నుంచి



2019 వరకు నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసింది నారాయణేనని చెప్పారు. కానీ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను విస్మరించడంతోపాటు...నిరుపేదలకి ఇళ్లు ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. ఏ ఇంటికెళ్లినా ప్రజలు ఫ్యూచర్ గురించి ఆలోచన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, నెల్లూరులో నారాయణలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తేనే...మా పిల్లల భవిష్యత్ కు గ్యారెంటీ ఉంటుందని ప్రజలే చెబుతుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. 2024లో ఖచ్చితంగా తెలుగుదేశం – జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఫస్ట్ నారాయణ రాగానే...నిరుపేదలందకి ఇళ్లు ఇవ్వడంతోపాటు...పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు.

# ఆరోగ్యశ్రీ పేదల ఆరోగ్యానికి వరం.

## ఆరోగ్య శ్రీ కార్డు లను పంపిణీ చేస్తూ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్.

మదనపల్లె మార్చి 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆరోగ్యశ్రీ పేదల ఆరోగ్యానికి వరమని మదనపల్లె వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక మదనపల్లి మునిసిపాలిటి 6వ వార్డు లో కౌన్సిలర్ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్, మునిసిపల్ చైర్పర్సన్ మనుజా రెడ్డి, జెడ్పిటిసి ఉదయ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇర్ఫాన్ ఖాన్ మరియు పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు. అనంతరం లబ్దిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్యశ్రీ సేవలను 25 లక్షలకు పెంచటం జరిగిందని స్పష్టం చేశారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునిక రించడం తో పాటు వైద్య ఖర్చులకు బయపడకుండా ఆరోగ్య శ్రీ వైద్య సేవలతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించి అండగా నిలిచిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి దే అన్నారు. మునిసిపల్




చైర్పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పొదలకూరు లో సంఘ బంధాలకు 33 కోట్లు రుణమాఫీ

## వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు మార్చి 1(తరణం బ్యూరో )ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చి రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యయనానికి నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ ,సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పొదలకూరుపరిధిలో రూ. 20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ను, నుడా నిధులు 17 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలోమంత్రిమాట్లాడుతూ...పొదలకూరు గ్రామ పంచాయతీకి 2019 – 2024 మధ్య కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని వెల్లడించారు. సిమెంట్ రోడ్లు,సైడ్ కాలవలు, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, సాగునీరు, విద్యుద్దికరణ వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. పొదలకూరులో 4.82 కోట్ల రూపాయలతో లే అవుట్లు అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. పొదలకూరులో 1165 కుటుంబాలకు ఒకే విడతలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, మరో 385 కుటుంబాలకు లే అవుట్లు సిద్ధం చేసి వారికి కూడా ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని వెరసి1550 మందికి పంపిణీచేయగలుగుతున్నామన్నారు. విద్యుద్దీ కరణకు సంబంధించి 2.22 కోట్ల రూపాయలు వెచ్చించామని పేర్కొన్నారు.పొదలకూరు నుండి రాపూరు ప్రధాన రహదారిని 2 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకు దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్లను మన రాష్ట్రంలో 59 లక్షల మందికి రు.3,000 /ల వంతున అందిస్తున్నామన్నారు. గ్రామ వాలంటీర్లు ప్రతి నెల ఒకటో తారీఖున ప్రొద్దున్నే తలుపు తట్టి పెన్షన్లను అందించే విధంగా ఏర్పాట్లు చేసిన ఘనత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైయస్సార్ ఆశ్ర పథకం ద్వారా సంఘ బంధాలకు చెల్లిస్తామని మాట ఇచ్చిన ప్రకారం నాలుగో విడతల్లో వారి ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. ఒక్క పొదలకూరు లోనే 1076 సంఘ బంధాలకు 33



కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లో 18.750/– రూపాయల వంతున మూడు విడతలు చెల్లించామని, మరో విడత జమ చేస్తామని తెలిపారు. నేతన్న నేస్తం , కాపు నేస్తం,ఈ బీసీ నేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, వంటి పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు పరచామన్నారు. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు అండగా నిలవమని, ధైర్యంగా చెప్పిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, వర్షం వెలిసిన వెంటనే రైతులకు నారుమళ్లు అందించడంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టిందని వివరించారు. పొదలకూరులో మా తండ్రి పేరుతో కాకాని రమణారెడ్డి నగర్ (కె ఆర్ ఎమ్ నగర్ )గా పిలవబడే ఈ ప్రాంతంలో అనేకమంది పేదలు నివసిస్తూ ఉన్నారని, వారికి గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే సిమెంట్ రోడ్లు , త్రాగునీరు, విద్యుదీకరణ వంటి పనులను చేపట్టి పూర్తి చేసామన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జడ్ పి టి సి నిర్మలమ్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ప్రభుత్వం**
**జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 31,478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.24.80 కోట్లు జమ**
**జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**






అన్నమయ్య మార్చి 1( తరణం బ్యూరో)పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికానికి సంబంధించి పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది.రాయచోటి కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం విద్యార్థుల అదృష్టమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ప్రతి ఒక్కరూ ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ఈ పథకం ఒక వరం లాంటిదని ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం సద్వినియోగం చేసుకొని మీరు ఎంచుకున్న లక్ష్యం పైపు అడుగులేయాలన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడం జరిగిందని ఇంత మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 31,478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.24.80,81,198 రూపాయల మెగా చెక్కును విద్యార్థులు వారి తల్లులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీస్ శాఖ, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్ ఇతర ప్రొఫైషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పుత్తా



కమలాపురం, మార్చి 1(తరణం విలేఖరి)కమలాపురం నియోజకవర్గం ఇంచార్జి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవు తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ,ఏకాగ్రతతో పరీక్షలు వ్రాసి, ఉత్తీర్ణులై దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని ఆకాక్షిస్తూ ఉన్నతమైన విద్యకు వారధిగా ఉన్నటు వంటి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు..

# ఈనెల 7వ తేదీ సిపిఐ ఆధ్వర్యంలో అన్నమయ్య ప్రాజెక్టు సందర్శన




రాజంపేట. మార్చి. 1 (తరుణం ప్రతినిధి)అన్నమయ్య ప్రాజెక్టు వరదల కారణంగా కొట్టుకొని పోయి రెండు సంవత్సరాలు అయిపోయినా ఎటువంటి పురోగతి చెందింది అనే దానిపై ఈనెల 7వ తేదీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సందర్శించాలని శుక్రవారం ఈ. సికిందర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ రాజంపేట నియోజకవర్గం కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ 2001 సంవత్సరంలో వరదలతాటికి కొట్టకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఇంత వరకు ఎటువంటి పురోగతికించగలేదని, గత సంవత్సరం వర్షాలు పడక నీటి ఎద్దడి తారాస్థాయికి చేరిందని, వచ్చే ఎండాకాలం మరింత దుర్భిక్షంగా మారుతున్న సమయంలో ఈ ప్రాజెక్టు పునర్ నిర్మించడంలో పాలకుల నిర్లక్ష్యం పూర్తిస్థాయిలో కనిపిస్తున్నదని కాబట్టి ఈ యొక్క అన్నమయ్య ప్రాజెక్టు స్థితిగతుల పైన ఈనెల 7వ తేదీ సందర్శిస్తున్నట్లు ఈ ప్రాజెక్టు సందర్శనకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య వస్తున్నారని ఆయన తెలిపారు.అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాలు దేశ ప్రయోజనాల కోసం ఓటు వేయాలని రాష్ట్ర ప్రయోజనాలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా విభజన హామీల సైతం పట్టించుకోకుండా ఉన్న కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి పార్టీతో రాష్ట్రం లో ఉన్నటువంటి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలో రాష్ట్ర అభివృద్ధి కంటే వాళ్ల కుర్చీల కోసం రాష్ట్ర ప్రజలను బలి చేస్తున్నారని విమర్శించారు . రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని, ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రాధాకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా, సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య ముగిసిన సోషియల్ మీడియా మలసాని భరత్ కుమార్ రెడ్డి అంత్యక్రియలు...





రాయచోటి మర్చి01 తరణం ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా సోషియల్ మీడియా కో కన్వీనర్ మలసాని భరత్ కుమార్ రెడ్డి అంత్యక్రియలు ముగిశాయి. గాలివీడు మండలం అరవీడు గ్రామం కసిరెడ్డిగారిపల్లెలో శుక్రవారం జరిగిన అంత్యక్రియలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, నియోజక వర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, సోషియల్ మీడియా వాలంటీర్లు భారీగా పాల్గొని భరత్ కు తుది వీడ్కోలు పలికారు. ఇంటి నుంచి బయలుదేరిన అంతిమ యాత్రలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాడె మోశారు. అంతిమయాత్ర ప్రారంభం కావడం,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, తదితర నాయకులు పాడె మోయడం చూసిన గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు .భరత్ మరణవార్త తెలిసినప్పుడు నుంచి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నీ దగ్గరుండి చేశారు. ప్రమాద సంఘటన స్థలం నుంచి భౌతిక కాయాన్ని ప్రభుత్వాసుపత్రికి తీసుకు రావడం.. పోస్టు మార్టం..ఆ తరువాత ఇంటికి తీసుకు రావడం,అంతిమ యాత్ర, అంత్యక్రియల వరకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్ సిపి నాయకులు దగ్గరుండి పర్యవేక్షించారు. భరత్ తల్లిదండ్రులును ఓదారుస్తూ శ్రీకాంత్ రెడ్డి కంటతడి పెట్టారు.పార్టీకి తీరని లోటు: ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిమలసాని భరత్ ఆకస్మిక మరణం పట్ల శ్రీకాంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియాలోమలసాని భరత్ నిబద్ధత మరియు చురుగ్గా వ్యవహరించేవారన్నారు.సోకతప్త హృదయులైన భరత్ కుటుంభ సభ్యులుఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.లిఎంపీ మిథున్ రెడ్డి సంతాపం.మలసాని భరత్ మృతిపట్ల ఎంపీ మిథున్ రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. చిన్నవయసులోనే మృతి చెందడం విచారకరమన్నారు.సోషియల్ మీడియాలో అతని పాత్ర మరువలేనిదన్నారు.. లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి,ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,బిసి సెల్ విజయ భాస్కర్,వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియా జిల్లా అధ్యక్షుడు పోలి ప్రవీణ్ పలు మండలాలలోని సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు నివాళులు అర్పించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవు తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సాయినాధ్ శర్మ



కమలాపురం, మార్చి 1(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గం , పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సాయినాధ్ శర్మ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవు తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ , ఏకాగ్రతతో పరీక్షలు వ్రాసి, ఉ త్తీర్ణులై దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని ఆకాక్షిస్తూ ఉన్నతమైన విద్యకు వారధిగా ఉన్నటు వంటి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నాను తెలిపారు.

# అంతర్జాతీయ స్థాయిలో పోటీకి ఐబీ సిలబస్.

**- సంబేపల్లి హైస్కూల్ కు ఐబి కరిక్యులం అంతర్జాతీయ ప్రతినిధులు,**






రాయచోటి మర్చి01 తరణం ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 2025-2026 లో ఒకటవ తరగతి నుంచి ఐబీ సిలబస్ ఆమలు లోనికి రానున్న దృష్ట్యా సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఉదయం ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబీ) కరిక్యులం రూపకల్పన సభ్యులు సందర్శించారు. వారిలో అమెరికాకు చెందిన వెండిగిన్( సీనియర్ మేనేజర్), ఇంగ్లాండ్ కు చెందిన ఎరిక్ బాబర్( పర్సనల్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి) లు ఉన్నారు. ఉదయం నుండి సాయంత్రం మూడు గంటల వరకు వారు పాఠశాలను క్షుణంగా పరిశీలించారు. నాడు-నేడు ద్వారా సమకూరిన తరగతి గదులు, త్రాగునీరు, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను గురించి ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న విద్యా విధానం, విద్యార్థుల అభ్యసన విధానంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏ విధంగా దోహదపడుతున్నాయనేది పరిశీలించారు. ఒక పిరియడ్ ఇంగ్లీష్ టీచర్ విజయ భాస్కర్ బోధనా విధానాన్ని, మరొక పీరియడ్ గణిత ఉపాధ్యాయుడు విజయ సారధి రెడ్డి బోధనా విధానాన్ని విద్యార్థులతో పాటు కూర్చుని పరిశీలించి ముఖ్యమైన అంశాలను నమోదు చేసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను చూసి వాటిని ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల స్థాయిని అంచనా వేసేందుకు వారితో సంభాషించి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. బైజుస్ ట్యాబ్స్ , ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ , జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద ద్వారా తాము ఏ విధంగా ప్రయోజనం పొందుతున్నారో విద్యార్థులు వారికి వివరించారు. అంతేకాకుండా ఇన్ని సౌకర్యాలు కల్పిస్తూ తమ అభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మామయ్యకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని విద్యార్థులు అంతర్జాతీయ ప్రతినిధులకు తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ ప్రతినిధులు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న 'జగనన్న గోరుముద్ద'ను సైతం రుచి చూశారు. పాఠశాలలోని డిజిటల్ విద్య, ద్విభాషా పాఠ్యపుస్తకాలు, లైబ్రరీ, యూనిఫామ్, భౌతిక, జీవశాస్త్ర ప్రయోగశాలలను పరిశీలించి ఉపాధ్యాయులను ప్రశంసించారు. పాఠశాల ప్రాంగణం విశాలంగా పచ్చని చెట్లతో పరిశుభ్రంగా ఉంచడం పట్ల ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ విద్యా విధానాలు ఐబీకి దాదాపు దగ్గరగా ఉన్నాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం ఎస్సీఈఆర్టీ అధ్యాపకులు గిరిబాబు యాదవ్ మాట్లాడుతూ 2025-2026 లో ఒకటో తరగతి నుంచి ఐబీ సిలబస్ అమల్లోకి వస్తుందన్నారు. ఏటా ఒక్కొక్క తరగతికి ఈ సిలబస్ ను పెంచుతూ 2035 నాటికి పదవ తరగతికి, 2037 నాటికి 12వ తరగతికి అమలు చేస్తారన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, వాటిలోని సదుపాయాలపై అధ్యయనం చేసేందుకు ఐబి పరిక్యులం అంతర్జాతీయ ప్రతినిధులు రాష్ట్రంలోని పలు పాఠశాలలను సందర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో ను విజయవంతం చేద్దాం.

**డాక్టర్ సమలత**



లక్కిరెడ్డిపల్లి,మార్చి01 తరణం విలేఖరిపల్స్ పోలియో ను విజయవంతం చేద్దామని దేవళంపల్లి మండల డాక్టర్ సుమలత పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మార్చి 3వ తేదీ ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5సం లోపు పిల్లలందరికీ నిర్దేశించిన పోలియో చుక్కలు బూత్ లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అన్నారు. మండల వ్యాప్తంగా పోలియో చుక్కల బూత్ లు ఏర్పాటు చేశామని ఇప్పటికే ఈకార్యక్రమంలో పాల్గొను వైద్య ఆరోగ్య, విద్యా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి వాలంటీర్లు కు శిక్షణ ఇచ్చామన్నారు.ఒకవేళ 3వ తేదీ ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోనట్లైతే 4 మరియు 5 తేదీలు అనగా సోమ, మంగళవారం లలో సంబంధించిన బూత్ సిబ్బంది ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. కావున ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పోలియో లేని సమాజ స్థాపనకు సహకరించాలని కోరారు.

# మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయండి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ రామరాజు ఆదేశాలు

బ్రహ్మంగారి మఠం, మార్చి 01( బాల గురయ్య, తరణం విలేఖరి) :శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రధాన్యమైన మహా శివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. మహా శివరాత్రి సందర్భంగా మార్చి 7 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు.. జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహా శివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై.. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసి గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎఫ్ సందీప్ రెడ్డి లతో కలిసి.. సంబంధిత దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పాలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లి లోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారి మఠం మండలంలోని కందిమల్లయ్య పల్లి లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, గోపవరం మండలంలోని ఓబులం గ్రామ పరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడిపల్లి లోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయం లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం, మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వివిన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం, ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాధగేశ్వర స్వామి దేవాలయం... మొదలయిన 13 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రాలల్లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు



సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఉన్నారు. సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, వైద్యాధికారులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సదరు శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతర జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో.. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబందించిన పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శంకర్ బాలాజీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవోలు, ఆయా దేవాలయాల చైర్మన్లు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాజంపేట .మార్చి.1 (తరణం ప్రతినిధి)ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఐసిటిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, టిఐఎన్జీవో ప్రెసిడెంట్ యేసు రత్నం, ప్రాజెక్టు మేనేజర్ ఇందిర లు తెలిపారు. శుక్రవారం రాజంపేట మార్కెట్ సమీపంలోని ప్రధాన రహదారిలో ఎయిడ్స్ పై కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి భవన నిర్మాణ కార్మికులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం మందులను ఉచితంగా సరఫరా చేస్తుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కండోమ్ కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసిటిసి కౌన్సిలర్ కేంద్రంలో ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అనంతరం జానపద గేయాల ద్వారా ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేశారు.

# ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరాలు ,బ్యాంకు లావాదేవీలు పైన విద్యార్థులకు అవగాహన ఎంతో ముఖ్యం.

## క్విజ్ పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు.

## జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ దుర్గా ప్రసాద్.



కడప మార్చి 1 (తరణం విలేకరి)శుక్రవారం కడప నగరంలోని చెమ్ముమియాపేట బాలికల ఉన్నత పాఠశాలల మరియు గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ అదేవిధంగా శ్రీహరి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం పైన సైబర్ నేరాలు మరియు ఆర్థిక అక్షరాస్యత పైన అదే విధంగా బ్యాంకింగ్ లావాదేవుల పైన అవగాహన కల్పించి వారికి క్విజ్ పోటీలు, ఎస్సే రైటింగ్ కార్యక్రమాలు నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రిజర్వ్ బ్యాంకు ఆర్థిక సహకారంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రోత్సహించడం జరిగింది. రానున్న కాలంలో సైబర్ నేరాలు గురించి అవగాహన పెంపొందించుకొని వాటికి దూరంగా ఉండాలన్నారు అదేవిధంగా విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పైన వ్యవస్థల పైన సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేరీ, సుజాతమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం మతసామరస్యానికి ప్రతీక దివానే సాహెబ్ ఉర్సు

## దివానా సాహెబ్ ఉర్సు గంధం కార్యక్రమంలో టిడిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు సుగువాసి బాలసుబ్రమణ్యం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి






అన్నమయ్య మార్చి 1 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రంరాయచోటి పట్టణంలోని బండ్లపెంట లో హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీక గా నిర్వహించే దివానే సాహెబ్ ఉర్సు గంధం కార్యక్రమం లో శుక్రవారం రాయచోటి టిడి పి ఎం పీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం, ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుగవాసి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ రాయచోటిలో హిందూ ముస్లిం లు కలిసిమెలిసి పండుగ లు జరుపుకోవడం సంతోష దాయక మన్నారు.మాజీ ఎంపీ ఎమ్మెల్యే అయిన మానాయన సుగవాసి పాలకొండ్రాయుడు కాలం నుండి హిందూ ముస్లింలు ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా పండుగ లు జరుపుకోవటం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ముస్లిం సోదరులకు రాబోవు కాలం లో ఉన్నత పదవులు ఇచ్చేందుకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన శుక్రవారం రోజు దివానే సాహెబ్ ఉర్సు గంధం కార్యక్రమం లో పాల్గొనడం సంతోషం గా ఉందన్నారు.ముస్లిం సోదరులు లు ప్రతి ఒక్కరు తమ కు సహాయ సహకారాలు అందించాలన్నారు.సీనియర్ నాయకులు సలావుద్దీన్ మాట్లాడుతూ రాయచోటిలో ని ముస్లిం – సోదరులు ప్రస్తుత ఎమ్మెల్యే అబద్ధాల శ్రీ కాంత్ రెడ్డి మోసపోవద్దని పిలుపు నిచ్చారు .కుటుంబాలలో విబేధాలు సృష్టించి అన్నదమ్ముల ను సైతం విడగొట్టేఘనుడు శ్రీకాంత్ రెడ్డి అని అన్నారు.ముస్లిం సోదరులు ఈ విషయాన్ని గమనించి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి ఓట్లు వేయరాదన్నారు.శ్రీకాంత్ రెడ్డి హయాంలో రాయచోటిలో అభివృద్ధిశూన్యమన్నారు.ఈ కార్యక్రమంలోటిడిపి మైనారిటీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరం

## రాజంపేట అసెంబ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి

రాజంపేట. మార్చి .1 (తరణం ప్రతినిధి)ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు వరం లాంటిదని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆగేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజంపేట మండల పరిధిలోని ఆకేపాడు ఎస్టేట్ లో శుక్రవారం బాధితులకు దాదాపు 12 లక్షల 45 వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేసిన ఆకేపాటి అమర్నాథ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రకాల వర్గాల వారికి అండగా ఉంటూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలోరాయచోటి మండలం జగదాంబ వీధికి చెందిన తాంద్ర సుబ్బలక్ష్మి కి 5 లక్షలు,రాజంపేట మండలం చింతలకోన గ్రామానికి చెందిన వెంకట్ రామ్ కు 3 లక్షలు,రాజంపేట మండలం హస్తవరం గ్రామానికి చెందిన ప్రవీణ్



కుమార్ కు ఒక లక్ష ,రాజంపేట పట్టణం మన్నూరు గ్రామానికి చెందిన సుధాకర్ కు 80 వేలు,రాజంపేట మండలం పోలి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డికి 70 వేలు,సుండుపల్లి మండలం ముడుంపాడు కురవపల్లికి చెందిన రమేష్ కు 70 వేలు,రాజంపేట మండలం ఆకేపాడు పెద్దూరు గ్రామానికి చెందిన కరిముల్లా కు 60 వేలు,నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నితీష్ కుమార్ కి 50వేలు,రాజంపేట పట్టణం విద్యుత్ నగర్ కు చెందిన నామోనిస కు 15 వేలు సంబంధిత బాధితులకు చెక్కులను అందజేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ నియోజకవర్గానికి రానున్న కేంద్ర సాయుధ బలగాలకు వసతి సౌకర్యం

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప మార్చి 1 తరణం (క్రైమ్ రిపోర్టర్)ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ విధుల్లో పాల్గొనే కేంద్ర సాయుధ బలగాలకు కల్పించాల్సిన వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ శుక్రవారం పరిశీలించారు. జమ్మలమడుగు పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను జిల్లా ఎస్పీ పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర బలగాల సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ గా చర్యలు చేపట్టాలని జమ్మలమడుగు డి.ఎస్పీ టి.డి యశ్వంత్ ను ఆదేశించారు.జమ్మలమడుగు డి.ఎస్.పి డా. టి.డి యశ్వంత్, ట్రైనీ డి.ఎస్పీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జి.రాజు, జమ్మలమడుగు సి.ఐ కరుణాకర్ ఎస్పీ వెంట ఉన్నారు.

# ఘనంగా విద్యా- వైజ్ఞానిక సంబరాలు.

## విద్యార్థులకు శాస్త్రి అవగాహన మరియు సృజనాత్మక శక్తిని వెలికితీయమే ప్రధాన ధ్యేయం.

## జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి.

కడప మార్చి 1 (తరణం విలేకరి)శుక్రవారం సిద్దవటం మండలంలోని శ్రీ నలంద హై స్కూల్ లో ఘనంగా విద్య – వైజ్ఞానిక సంబరాలు జరిగాయి ఇందులో 26 అంశాలు 217 నమూనాలతో విద్యార్థులు ప్రదర్శన శ్రీ నలంద హై స్కూల్ కరస్పాండెంట్ బాలగాని వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా నాలుగు విషయాలు పైన విద్యార్థులు ప్రదర్శన నమూనాలను చేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా శారీరక వ్యవస్థ పైన, అంతరిక్ష యానం పైన ,భౌతిక శాస్త్ర ధర్మాలపైన అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర నైసర్గిక స్వరూపాలు పైన చక్కటి ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యంగా విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన పెంపొందించే దిశగా అదే విధంగా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి శుభపరిణామని శ్రీ నలంద హై స్కూల్ కరస్పాండెంట్ మరియు సిబ్బందిని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు అదేవిధంగా డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరుకోవడానికి చదువుతోపాటు సంస్కారం



,జ్ఞానంతో పాటు లోకజ్ఞానం మరియు ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలన్నారు అదేవిధంగా చదువుతోపాటు సమాజం పైన మరియు పేదరికం పైన అదేవిధంగా తల్లిదండ్రుల పేదరికం మరియు కష్టాల గురించి అవగాహన చేసుకోవాలన్నారు అదేవిధంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశించుకుని లక్ష్య సాధన కోసం కృషి చేసినప్పుడే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు .అదేవిధంగా ప్రతి విద్యార్థి నేటి ఓటమిని రేపు విజయానికి నాందిగా భావించి పాజిటివ్ దృక్పథాని కలిగి ఉండాలన్నారు.అదేవిధంగా రానున్న కాలంలో ప్రతి పాఠశాలలో విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా వివిధ రకాల నమూనాలను ప్రదర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ నలంద హై స్కూల్ ఉపాధ్యాయులు అదేవిధంగా అక్షర పాఠశాల కరస్పాండెంట్ బాబు స్థానిక మెడికల్ ఆఫీసర్ మరియు ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.